క్లుప్తంగా

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



ఈవో చంద్రశేఖర్‌కు అందజేస్తున్న దాతలు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి నగరానికి చెందిన కసప భాను మూర్తిదేవ్, జ్యోతి గణేష్ దంపతులు ఆదివారం రూ.1,11,116 విరాళాన్ని చెక్కు రూపంలో ఆలయ ఈవో ఎస్.చంద్రశేఖర్‌కు అందజేశారు. దాతల ప్రోత్సాహంతో వందలాది మందికి నిత్యాన్నదానం అందుతోందని ఈవో తెలిపారు. రూ.లక్షకు మించి విరాళాలిచ్చిన దాతలకు రథసప్తమి వంటి పర్వదినాల్లో ప్రత్యేకంగా డోనర్ పాసులు అందజేస్తామని చెప్పారు.

ధర్మారావు సేవలు అభినందనీయం



ధర్మారావును సన్మానిస్తున్న సహోద్యోగులు

శ్రీకాకుళం (పీఎస్‌కాలనీ): జిల్లా చేనేత జౌళిశాఖలో సహాయ సంచాలకుడిగా ఐ.ధర్మారావు ఉత్తమ సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందడం అభినందనీయమని ఆ శాఖ ఆర్‌జేడీ(రాజమహేంద్రవరం) ధనుంజయరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలో ఓ ప్రయివేటు హోటల్‌లో ఏడీ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఆ శాఖ సహోద్యోగులు ఆదివారం నిర్వహించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ఆర్.జె.డి.రాజారావు, కాకినాడ సహాయ సంచాలకుడు పెద్దిరాజు, విజయనగరం సహాయ సంచాలకుడు మురళీ, జిల్లా పౌర సంబంధాల అధికారి బాల మాన్ సింగ్, ఆప్కో జి.ఎం.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవస్వామికి పూజలు



స్వామివారికి అభిషేకాలు

శ్రీకాకుళం కల్చరల్: బలగ నాగావళి తీరంలో బాలా త్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో ఆదివారం స్వర్ణాకర్షణ కాల భైరవ స్వామికి అభిషేకాలు జరిగాయి. పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీ ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు, హారతులు ఇచ్చి అలంకరించారు. గోపూజా, నిత్యాన్నదానం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కూర్మనాథాలయానికి పోటెత్తిన భక్తులు



ఆలయ సన్నిధిలో భక్తులు

గార: విష్ణు క్షేత్రం శ్రీకూర్మం కూర్మనాథాలయానికి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి స్వామి దర్శానానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు బారులు తీరారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. నిత్యాన్నదాన పథకంలో భాగంగా 500 మందికి అన్నప్రసాదం అందజేశారు.

లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షునిగా సురేష్



సురేష్‌ను అభినందిస్తున్న ప్రతినిధులు

శ్రీకాకుళం అర్బన్: 2024–25 సంవత్సరానికి లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. శ్రీకాకుళంలోని క్లబ్‌కార్యాలయంలో ఆదివారం నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. కార్యదర్శిగా వైద్య సేవకురాలు డాక్టర్ పైడి సింధూర, కోశాధికారిగా జోగి భారతి ఎన్నికయ్యారు. 2024 జూలై 1 నుంచి 2025 జూన్ 30 వరకు ఈ నూతన కార్యవర్గం పనిచేస్తుంది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసి క్లబ్‌కు మరింత పేరు తీసుకువస్తానని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్, మెంటార్ నటుకుల మోహన్, జోన్ చైర్ పర్సన్ డాక్టర్ బాడాన దేవభూషణరావు, వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి, సెక్రటరీ టెక్కం రాంగోపాల్, ట్రెజరర్ శిల్లా మణి, సభ్యులు కామేష్, సీనియర్ సభ్యులు బరాటం విశ్వేశ్వరరావు, బరాటం చైతన్య, బ్లడ్ బ్యాంక్ సునీల్ పాల్గొన్నారు.

వెనుకబాటును వదిలి..

వెలుగు బాటలోకి..!

- శ్రీకాకుళం నగరంలో ప్రత్యేక ఆకర్షణగా సెంట్రల్ లైటింగ్
- రోడ్ల మధ్య రూ.1.15 కోట్లతో విద్యుత్ కాంతులు
- మంత్రి ధర్మాన చొరవతో ఏర్పాటు



కొత్తవంతెనపై విద్యుత్ వెలుగులు



ఉమెన్స్‌కాలేజీ రోడ్డులో విద్యుత్ కాంతులు

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ): గత టీడీపీ ప్రభుత్వ హయాంలో శ్రీకాకుళం నగరం సాయంత్రమైతే చాలు చిమ్మచీకటిగా మారేది. వీధి దీపాలు, మెయిన్ రోడ్లలో లైటింగ్ లేక అంధకారం అలముకునేది. ఇప్పుడా పరిస్థితి లేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు చొరవతో రూ.1.15 కోట్లు నిధులతో విద్యుత్ కాంతులతో ధగధగా మెరిసిపోయి, నగరవాసులు మురిసిపోయేలా సెంట్రల్ లైటింగ్‌ను తీర్చిదిద్దారు. నగరంలోని 80 అడుగుల రోడ్డు, ఉమెన్స్ కాలేజీ రోడ్డు, పాలకొండ రోడ్డు, కొత్త వంతెన, పాత వంతెన, పొన్నాడ వంతెన, రిమ్స్ రోడ్లలో సెంట్రల్ లైటింగ్‌తో పాటు, పలు కాలనీల్లో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశారు. పండగలకు, వివాహాల సమయంలో ప్రత్యేక విద్యుత్‌లైట్లు ఏర్పాటుచేసినట్లు మువ్వన్నెల జెండా రంగులతో మిలమిలా మెరిసిపోతున్నాయి. రాత్రి వేళల్లో అటువైపుగా ప్రయాణాలు చేసేవారు సైతం ఎటువంటి ఇబ్బంది లేకుండా శరవేగంగా వెళ్తున్నారు. గత ప్రభుత్వం వీధుల్లో విద్యుత్‌లైట్లు మరమ్మతులు చేసేందుకు ఒక్క రూపాయి కూడా వెచ్చించక నగరమంతా చిమ్మచీకటిలోనే ఉండేది. స్థానికులు ఫిర్యాదుచేస్తే నెలలు గడిచినా లైట్లు వేయకుండా తాత్సారం చేసేవారు. అందుకు భిన్నంగా ఎవరూ అడగకుండానే నగరంలో రోడ్లన్ని సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుచేసి విద్యుత్ వెలుగులు నింపారు. ఏ కాలనీలోనైనా స్తంభానికి లైటు లేదంటే సచివాలయ సిబ్బంది గమనించి వెంటనే లైట్లు వేస్తున్నారు. నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. టీడీపీ నేతలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ప్రతి పనిలో అవినీతి చేసి దోచుకోవడం, దాచుకోవడం తప్ప ఎక్కడా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని స్వయంగా నగరవాసులే చెబుతున్నారు.



పాత వంతెనపై ధగధగలు

అందంగా మారింది..



గత ప్రభుత్వం ఉమెన్స్ కాలేజీ రోడ్డులో ఒక్క విద్యుత్‌లైటు ఏర్పాటుచేయలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి ధర్మాన చొరవతో సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటుచేశారు. విద్యుత్‌కాంతులు విరజిమ్ముతూ అందంగా కనిపిస్తోంది.

– వమ్మిదారపు శ్రీనివాసరావు, ఉమెన్స్ కాలేజీ రోడ్డు, కుమ్మరివీధి, శ్రీకాకుళం

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ ప్రార్థనలు



కీస్టోన్ చర్చిలో సన్‌రైజ్ సర్వీస్, (ఇన్‌సెట్లో) కల్వరీ టెంపుల్‌లో..

శ్రీకాకుళం కల్చరల్ : పట్టణంలోని చర్చిల్లో ఆదివారం ఈస్టర్ ప్రార్థనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళా కళాశాల రోడ్డులోని క్రైస్తవారాధన చర్చిలో గుడ్ షెప్పర్డ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గోడి జోసెఫ్ మాట్లాడుతూ క్రీస్తు సందేశం వివరించారు. శ్రీకాకులం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రోడ్డులోని సహాయ మాత ఆలయంలో బిషప్ రాయల విజయకుమార్ నేతృత్వంలో ఈస్టర్ ప్రార్థనలు నిర్వహించారు. చర్చి ఫాదర్ కె.పాల్ భూషణ్, పాస్టర్ ఎస్.జేమ్స్, ఫాదర్ పుష్పనాథం పాల్గొన్నారు. టౌన్‌హాలు రోడ్డులోని సెయింట్ థామస్ చర్చిలో ఫాదర్ జయపాల్ ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు. కల్వరి ప్రేయర్ టెంపుల్‌లో పాస్టర్ చల్లా కరుణాకర్ ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో ఎస్తేరు రాణి, కె.సూర్యనారాయణ, సమీర, విజయ్, కొర్నేలి, సౌభాగ్యవతి, జగన్నాథం, సైమన్ పాల్గొన్నారు. డగ్లస్ హైస్కూల్ ప్రాంగణంలోని కీస్టోన్ చర్చిలో పాస్టర్ జోయల్ ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో లిడియాజాన్, హనా జోసీ, క్రైస్తవులు పాల్గొన్నారు. సెయింట్ జాన్స్ లూథరన్ చర్చిలోనూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో టి.రాజ్‌కిరణ్, సుధాకర్, డేవిడ్ రాజు, టి.జె.హెన్రీ, దేవానంద్, బి.జె.రమేష్ కుమార్, శామ్యూల్ రాజ్, సుధాకరరెడ్డి, శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు. కీస్టోన్ చర్చిలో సన్‌రైజ్ సర్వీసు నిర్వహించారు. పాస్టర్ జోయల్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మహాలక్ష్మీ నగర్ కాలనీలోని ఎలోహీం చర్చిలో పాస్టర్ సురేష్ ఐజాక్ సువార్త వినిపించారు. కార్యక్రమంలో ఎన్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మహాలక్ష్మీనగర్ కాలనీలో ఈస్టర్ వేడుకలు



లూథరన్ చర్చిలో గీతాల ఆలపిస్తున్న మహిళలు

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న కిరణ్‌కుమార్

రణస్థలం: మత్స్యకారుల అభ్యున్నతికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఎనలేని కృషి చేశారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రణస్థలం మండలంలోని అల్లివలస పంచాయతీకి చెందిన టీడీపీ, జనసేన పార్టీల నుంచి 54 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో కిరణ్‌కుమార్ సమక్షంలో ఆదివారం చేరాయి. పార్టీలో చేరిన వారిలో చీకటి ధనలక్ష్మణరావు, మైలపల్లి కాముడు, వాసుపల్లి రాముడు, చీకటి పెద్ద యర్రయ్య, గుంటు అప్పోడు, మూగి నారాయుడు, మైలపల్లి మహేష్ తదితరులున్నారు. కార్యక్రమంలో రణస్థలం మండల పార్టీ అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, జేసీఎస్ ఇన్‌చార్జి చిల్ల వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ మైలపల్లి కామరాజు, అల్లివలస చీకటి యర్రయ్య, గ్రామ నాయకులు మైలపల్లి వెంకటేష్, దుమ్ము పండోడు, మాగుపల్లి సోమయ్య, వాసుపల్లి బుజ్జి, దుమ్ము పొట్టివాడు, వాసుపల్లి సత్తి ఉన్నారు.

ధర్మాన ఎన్నికల ప్రచార షెడ్యూల్ విడుదల

శ్రీకాకుళం రూరల్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు సోమవారం నుంచి ప్రచారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు క్యాంపు కార్యాలయం నుంచి ఆదివారం ఒక ప్రకటన విడుదలైంది. 1న ఉదయం 8 నుంచి 10 గంటల వరకూ 49వ డివిజన్ సత్యసాయి నగర్‌లో, 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ శ్రీకాకుళం రూరల్ మండలం తండేవలస పంచాయతీ బెండివానిపేటలో, సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకూ గార మండలం అంపోలులో ప్రచారం నిర్వహిస్తారు. 2న దండివీధి, గార, 3న రైతు బజార్, సింగుపురం, 4న గొంటివీధి, కళ్లేపల్లి, బూరవిల్లి, 5న బాకర్‌సాహెబ్‌పేట, కిష్టప్పపేట, 6న సిబిరోడ్, లంకాం, పెదపాడు, 7న హెడ్ పోస్టాఫీస్ వీధి, చాపురంలో ప్రచారం నిర్వహిస్తారు.

ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శలో కిరణ్‌కుమార్ తదితరులు

ఎచ్చెర్ల: లావేరు మండలం బొంతపేటకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త బొంతు వెంకటరావు తల్లి ఇటీవల చనిపోయారు. దీంతో అతని కుటుంబాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, రణస్థలం వైఎస్సార్‌సీపీ నాయకులు పిన్నింటి సాయికుమార్, డోల జగన్‌లు ఆదివారం పరామర్శించారు.

గ్రంథాలయంలో ‘చదవడం మాకిష్టం’



విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరం గ్రంథాలయంలో ‘చదవడం మాకిష్టం’కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు కథలు, పద్యాలు చెప్పటం, పుస్తకాలు చదవటంపై పోటీలు నిర్వహించారు. ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. లైబ్రేరియన్ మలిపెద్ది చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులు సెలవు రోజుల్లో గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పొందాలని అన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు.

మహిళలకు ఆరోగ్య పరీక్షలు



వైద్య శిబిరానికి హాజరైన మహిళలు

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో వికాస తరంగిని ఆధ్యాత్మికశాఖ ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. గైనకాలజిస్టు పైడి మాలతి వైద్య సేవలు అందజేశారు. 39 మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. తొమ్మిది మందికి ఆరోగ్య సమస్యలు గుర్తించి, ఉన్నత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మహిళలు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడండి



మాట్లాడుతున్న జి.వి.రమణ

శ్రీకాకుళం అర్బన్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ధన ప్రవాహాన్ని తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని జైభారత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి జి.వి.రమణ పిలుపునిచ్చారు. శ్రీకాకుళంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం జై భారత్ జస్ట్ ఓట్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోటు, మద్యానికి ఓటు హక్కును అమ్ముకోవడం వల్ల ప్రశ్నించే హక్కును కోల్పోతున్నారని పేర్కొన్నారు. జైభారత్ జస్ట్ ఓట్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖదిజ్ఞాసి రాఘవదాస్ మాట్లాడుతూ నిజాయితీగా ఉన్నపుడే హక్కులు సాధించుకోగలమన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి త్రిమూర్తులు మాట్లాడుతూ పారదర్శకంగా జరగాల్సిన ఎన్నికలను డబ్బు, కులాలే శాసిస్తున్నాయని చెప్పారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ రాష్ట్ర సభ్యులు నాగభూషణరావు, పొన్నాల సోమేశ్వరరావు, నాగ శివ, తోట సత్యవతి, ప్రసాద్, పురుషోత్తం పాల్గొన్నారు.

వైభవంగా రంగనాథస్వామి శోభాయాత్ర



కోలాట నృత్య ప్రదర్శన



రంగనాథస్వామి తిరువీధి శోభాయాత్ర



తప్పెటగుళ్ళు ప్రదర్శన

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట గ్రామంలో రంగనాయకీ, గోదా సమేత రంగ నాథస్వామి ఆలయ జీర్ణోద్ధరణ, పునఃప్రతిష్ఠ మహోత్సవం అదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ నెల నాలుగో తేదీ వరకు వేడుకలు నిర్వహించనున్నారు. మొదటి రోజు రంగనాథుని మూల విరాట్ ధాన్యాగారం నుంచి తీసి, మహా సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రంగనాథుని శోభాయాత్ర గ్రామం వీధుల్లో వైభవంగా జరిగింది.. కోలాటం, తప్పెటగుళ్ళు, ప్రత్యేక భజన కార్యక్రమాలు అలరించాయి. మూలవిరాట్ విగ్రహాన్ని ఈ నెల నాలుగో తేదీన త్రిదండి చినజీయర్ స్వామి ప్రతిష్ఠించనున్నారు. ఆలయానికి చేరుకున్న ముచ్చింతల్ ఆశ్రమం దేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు. పునఃప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు రంగనాథస్వామి సేవా ట్రస్ట్ అధ్యక్షులు, సీఐ పైడి రంగనాథం, కోశాధికారి సూర శ్యామలరావు, సెక్రటరీ పైడి రామన్న, జాయింట్ సెక్రటరీ పైడి నాగేశ్వరరావు, భక్త బృందాలు, గ్రామ పెద్దలు పర్యవేక్షించారు.

చంద్రబాబుకు గుణపాఠం చెప్పాలి



దవళపేటలో మాట్లాడుతున్న కిరణ్‌కుమార్

- ఎన్నికల ప్రచారంలో బెల్లాన చంద్రశేఖర్, గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: వృద్ధులు, దివ్యాంగులకు అందిస్తున్న వలంటీర్ల సేవలను నిలుపుదల చేసి పేదోడ నోటి దగ్గర కూడును లాగేసుకున్న చంద్రబాబుకు రానున్న ఎన్నికలో తగిన గుణపాఠం ప్రజలు చెప్పాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం ఆనందపురం, ఆబోతులపేట, దవళపేట, విజయరాంపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో మండలం నుంచి అధిత్యక మోజార్టీని ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల సన్యాసిరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు పేడాడ శ్రీరామమూర్తి మండలబూత్ కన్వీనర్ ఆబోతుల జగన్నాథం, మండల వ్యవసాయశాఖ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటసాయి, ఏపీసీ కన్వీనర్ డోల వెంకటరమణ, పిల్లల శివకుమార్, మండల మహిళా కన్వీనర్ కంది రమాదేవి, సర్పంచులు వడిశ మహేశ్వరరావు, చిత్తిరి మోహన్, పేడాడ శ్రీనివాసరావు, బుడారి లక్ష్మణరావు, సతీష్, జనార్దనరావు, అక్కలనాయుడు, రంగారావు, రమణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏర్నేన ప్రకాశరావు, పల్లేడ సన్యాసిరావు, ఉనాన్నా‌ర.

9 నుంచి శ్రీరామ వసంత నవరాత్రి ఉత్సవాలు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక ఉపనిషన్మందిరంలో ఈ నెల 9 నుంచి 19 వరకు శ్రీరామ వసంత నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు మందిర అధ్యక్షుడు గుమ్మా నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 9న ఉగాది సందర్భంగా సాయంత్రం పంచాంగ శ్రవణం, 10న పులఖండం శ్రీనివాసరావుచే గంగా, పార్వతుల వృత్తాంతం, 11న పి.శాంతమ్మచే స్వయం ప్రభ వృత్తాంతం, 12న పైడి హరనాథరావుచే నృగమహారాజు చరిత్ర, 13న పి.వి.ఎస్.సాయిప్రసాద్‌చే దశరథుని శాపం, 14న పి.సుధాకరశర్మచే లవణాసుర వృత్తాంతం, 15న భమిడిపాటి గౌరీశంకర్‌చే కార్తవీర్యార్జున చరిత్ర, 16న జంధ్యాల శరత్‌బాబుచే విశ్వామిత్ర చరిత్ర, 17న పుల్లెల సాయిప్రసాద్‌చే యయాతి, కచదేవయాని చరిత్ర, 18న నిష్టల నర్సింహమూర్తిచే మరుత్తుల వృత్తాంతం, 19న సనపల నారాయణమూర్తిచే సంపాతి వృత్తాంతంపై ప్రసంగాలు జరుగుతాయని వివరించారు. 24న శ్రీరామ దర్బార్ జరుగుతుందని పేర్కొన్నారు. సాహిత్యాభిమానులు, భక్తులు పాల్గొనాలని కోరారు.

నవోదయకు ఎంపిక



కావ్య

ఎచ్చెర్ల క్యాంపస్: కొంగరాం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని గుండ కావ్య నవోదయ పాఠశాలకు ఎంపికైంది. ఆరో తరతగతి ప్రవేశ పరీక్షలో గ్రామీణ పాఠశాల విభాగం, ఓబీసీ కేటగిరీలో సీటు లభించింది. తల్లి భాగ్యశ్రీ గ్రామ సర్పంచ్ కాగా, కుమార్తెను ప్రభుత్వ పాఠశాలలో చదివించి ప్రోత్రహించింది. పాఠశాల ఉపాధ్యాయులు కావ్యను ప్రత్యేకంగా అభినందించారు.

భగవంతుడిపై ప్రేమే భక్తి



దుర్గాప్రసాద్‌ను సత్కరిస్తున్న మందిరం సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: భగవంతున్ని ప్రేమగా కొలవడమే భక్తి అని కవిటికి చెందిన ఉపన్యాసకులు బి.దుర్గాప్రసాద్ అన్నారు. స్థానిక ఉపనిషన్మందిరంలో ఆదివారం భక్తిపై ఆధ్యాత్మిక ప్రసంగం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ నవవిధ భక్తి మార్గాలను వివరించారు. కార్యక్రమంలో సభ్యులు ఎస్.నారాయణమూర్తి, బి.కోమలరావు, ఎం.మోహనరావు, పి.పతంజలిశాస్త్రి, రవికుమార్, నరసింహమూర్తి, బాబూరావు, చంద్రరావు, సరస్వతి, అనూరాధ పాల్గొన్నారు.